సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రం అందజేత


లబ్ధిదారు కుటుంబానికి రూ.5లక్షల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ కొత్తగూడ గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.5లక్షల మంజూరు పత్రాన్ని సోమవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఎమ్మెల్యేని కలిసిన నేతలు

హైదర్‌నగర్: దసరా పండుగను పురస్కరించుకుని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పలువురు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


కిషన్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న అషుతోష్ ఓఝా, సుదర్శన్, వెంకటరాంరెడ్డి

కేంద్రమంత్రిని కలిసిన అల్లాపూర్ బీజేపీ నాయకులు

అల్లాపూర్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని స్థానిక బీజేపీ నేతలు మర్యాదపూర్వకంగా సోమవారం కలుసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా సుదర్శన్ ముదిరాజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి, రాజ్‌కుమార్‌లు కిషన్‌రెడ్డి నివాసంలో భేటీ అయి పార్టీ స్థానిక స్థితిగతులను మంత్రికి అవగతం చేశారు. వీరితో పాటు వారణాసి నుంచి కేంద్రమంత్రి దర్శనార్థం వచ్చిన అషుతోష్ ఓఝా ఉన్నారు.


దేవీ విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వచ్చిన ఆంధ్రజ్యోతి సిబ్బంది

ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్‌లో ముగిసిన దేవీ ఉత్సవాలు

బాలానగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రశాంతినగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్‌లో దేవీనవరాత్రి వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధల నడుమ ముగిశాయి. దేవీ విగ్రహానికి ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సోమవారం పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించి కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో డీజీఎం టి.రాంప్రసాద్, సీనియర్ మేనేజర్ వి.రాజేశ్, రీజియన్ మేనేజర్ యం.అనిల్‌కుమార్, ప్రింటింగ్ ప్రెస్ టెక్నీషియన్ మహేష్, సింహాచలం, గణేశ్, రాజు, జాన్, సిద్ధు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి పూజలు నిర్వహించిన భక్తులు

కాలినడకన బయలుదేరిన తుల్జాభవాని భక్తులు

ఫతేనగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని కనకదుర్గ, కాళికాదేవి, శీతలాదేవి ఆలయం నుంచి పలువురు భక్తులు మహారాష్ట్ర తుల్జాపూర్‌లోని తుల్జాభవాని దర్శనార్థం సోమవారం బయలుదేరారు. భక్తులు సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దోర్బల కాశీనాథశర్మ పర్యవేక్షణలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తుల్జాపూర్‌కు బయలుదేరి వెళ్లారు.

వృద్ధుడి అదృశ్యం

మల్కాజిగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన గుండురోలు లక్ష్మి, యాదగిరి భార్యాభర్తలు. లక్ష్మి మేడ్ సర్వెంట్‌గా పనిచేస్తోంది. ఈ నెల 9న ఆమె ఇళ్లల్లో పనిముగించుకుని వచ్చేసరికి తన భర్త యాదగిరి(60) కన్పించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.


సభ్యత్వాలను అందజేస్తున్న ఎంపీ రఘునందన్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

బీజేపీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని

నంబర్‌వన్‌గా నిలపాలి: ఎంపీ

రాయదుర్గం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకులు అధికంగా సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పార్టీ సభ్యత్వంలో నంబర్‌వన్‌గా నిలపాలని సూచించారు. కేంద్రప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా స్వచ్ఛమైన నీతివంతమైన పాలన సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ పటంమీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌరవంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

కుషాయిగూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ఘాతానికి గురై ఓ ఎలక్ట్రీషియన్ మృతిచెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి మేడ్చల్ ఘన్‌పూర్ ప్రాంతానికి చెందిన శివనాయక్(23) ప్రైవేటు ఎలక్ట్రిషియన్. ఉప్పల్‌లో నివాసం ఉంటున్న శివనాయక్ సోమవారం ఉదయం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్-2లోని బయో పల్స్‌లో పనికి వచ్చాడు. గోడకు డ్రిల్ చేస్తుండగా, విద్యుత్‌వైర్లు కోసుకుపోయి కరెంట్‌షాక్ తగిలింది. అతన్ని యాజమాన్యం వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు ను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తైక్వాండోలో తపస్యకు రజతం


పతకంతో తపస్య

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): సీబీఎస్ఈ జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అమ్మాయి మేక తపస్య రజత పతకంతో మెరిసింది. ఈనెల 9వ తేదీ నుంచి ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న ఈ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో తపస్య అండర్-17 కేటగిరీ 44 కిలోల విభాగంలో పోటీపడి 14 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. భావన (ఉత్తరాఖండ్) 15 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా వైష్ణవి (గుజరాత్) 12 పాయింట్లతో తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. తపస్య నానక్‌రామ్‌గూడలోని శ్రీరామ్ యూనివర్సల్ స్కూల్ విద్యార్థి.

ఆహ్లాదం.. ఆనందం

- ఆరోగ్యం కోసం పార్కులకు పోటెత్తుతున్న జనం
- వాకింగ్ చేస్తున్న చిన్నారులు, పెద్దలు

అల్లాపూర్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఆధునిక జీవనశైలి మానవాళికి అందించిన సౌఖ్యంతో పాటు దాని కారణంగా మనలో నెలకొన్న 'సెడెంటరీ లైఫ్ స్టైల్' తెచ్చిపెట్టే ముప్పును ఇప్పుడిప్పుడే అవగాహన చేసుకుంటున్నారు. పొద్దంతా కుర్చీలో కూర్చుని ఉద్యోగాలు చేసుకునే వారికి తమకాలనీల నడుమ ఓ పార్కు ఉండాలని కోరుకుంటున్నారు. అలా పచ్చని పార్కులకు నిలయంగా ఉంది అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్, రాధాకృష్ణ సొసైటీ. ప్రత్యేకించి గాయత్రినగర్‌లోని 'రాక్ గార్డెన్' పార్కు పలు విశిష్టతలతో ప్రజలను ఆకట్టుకుంటోంది. 'రాక్ గార్డెన్ పార్కు' తన పేరుకు తగ్గట్టుగానే పెద్దపెద్ద రాళ్లతో అందంగా, పచ్చగా కనువిందు చేస్తోంది. పచ్చని చెట్లు, పెద్ద పెద్ద రాళ్లతో ఆ ప్రాంతాన్ని ఓ అందమైన నందన వనంలా తయారు చేసి, మార్నింగ్ వాకర్స్‌కు సీనియర్ సిటిజన్స్, మహిళలు, చిన్నారులు.. ఇలా అన్ని వయసుల వారికి ఆకట్టుకుంటూ ఆహ్లాదాన్ని పంచిపెడుతోంది.


మహా వృక్షాల మధ్యలో వాకర్స్ నడిచేందుకు బాట

రామచిలుకలు ప్రత్యేకం

గాయత్రినగర్‌లోని రాక్‌గార్డెన్ పార్కుకు మరో ప్రత్యేకత. పలు రకాల పక్షులు. ఊరపిచ్చుకలు మొదలు, కోయిల, కాకులే కాకుండా రామచిలుకలకు నెలవు ఈ పార్కు. సున్నం చెరువుకు ఆనుకుని ఉన్న ఈ ఉద్యాన వనంలో నిత్యం పక్షుల కిలకిలారావాలు వాకర్స్‌ను అలరిస్తాయి. కాంక్రీట్ జంగిల్లా మారిని హైటెక్ సిటీ సమీపంలో ఇలాంటి సహజ వనరు ఉండటం తమ అదృష్టమంటూ ఇక్కడ మార్నింగ్ వాక్ చేసేందుకు వస్తున్న జనం అంటున్నారు.


చిన్నారుల కోసం ఆట పరికరాలు

చిన్నారులకు భలే టైంపాస్

ఇటీవలే రాక్ గార్డెన్ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు 'టాట్-లాట్'ను ఏర్పాటు చేశారు. ఓ పక్క తలిదండ్రులు ఓపెన్-జిమ్‌లో వ్యాయామం చేసుకుంటుండగా వారి పిల్లలకు ఊయలలు, జారుడుబండ (స్లైడ్) వంటి ఆటవస్తువులుండటంతో పెద్దలతో పాటు చిన్నారులు కూడా రాక్ గార్డెన్ పార్కుకు వచ్చేందుకు ఇష్టపడతారు.

పచ్చదనంతో ఆహ్లాదం

జీవవైవిధ్యం ప్రతిబింబించేది 'ఫ్లోరా-ఫానా'లతో. ఇక రాక్ గార్డెన్ పార్కులో మరో ప్రత్యేకం ఇక్కడి ఫ్లోరా, అనేక రకాల చెట్లు ఈ పార్కులో ఉండగా ప్రత్యేకించి మర్రి, రావి చెట్లు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర చెట్టు జమ్మి చెట్టు కూడా ఈ పార్కులో ఉండటం విశేషం.

జనం ఐదు రెట్లు పెరిగారు



రెండెకరాల విస్తీర్ణం గల ఈ పార్కుకు నేను 8 ఏళ్లుగా వస్తున్నా. నాటి నుంచి నేటికి ఇక్కడి పరిసరాల్లో జనం 5 రెట్లు అధికమయ్యారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎక్కువగా నివసించే ఈ కాలనీలో ఉద్యోగ రీత్యా ఉండే స్ట్రెస్‌ను రిలీవ్ చేసుకునేందుకు అధికంగా వస్తారు. వయోధికులు కూడా తమ జనరేషన్ వారితో గడిపేందుకు, ఎండ (సూర్యరశ్మి)కు ఎక్స్‌పోజ్ అయ్యేందుకు వస్తూ పార్కును సద్వినియోగపరుచుకుంటున్నాం.

- కందనూరు సూరిబాబు, అధ్యక్షుడు, సీనియర్ సిటిజన్స్ ఫోరం

అందంగా తీర్చిదిద్దారు



నేను మూడేళ్లుగా ఈ పార్కుకు వస్తున్నా. మా అమ్మ కూడా ఇక్కడ వాకింగ్ చేస్తారు. పార్కును ఇంత ఆహ్లాదంగా, అందంగా తీర్చిదిద్దిన మునిసిపల్ అధికారులకు కృతజ్ఞతలు.

- సతీష్, ఇంటీరియర్ డిజైనర్


వివేకానంద నగర్, గాయత్రినగర్ మధ్యలో రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అల్లాపూర్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి చిన్నారులు, మూగజీవులు ప్రమాదంలో పడుతున్నారు. గతంలో గాయత్రి నగర్ పార్కు వద్ద నున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో అక్కడే ఆడుకుంటున్న బాలుడు పొరపాటున ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. అల్లాపూర్ డివిజన్‌లోని పలుచోట్ల కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌లతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వివేకానందనగర్, గాయత్రినగర్ మధ్య రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అధికారులు తగు చర్యలు తీసుకుని ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. అసలు ఈ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుపై మలుపు మీద ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జాం అవుతోందని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మీసేవ దరఖాస్తులన్నీ పరిష్కరించండి

- తహసీల్దార్‌లకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం


దరఖాస్తుదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మీసేవ ద్వారా వివిధ ధ్రువపత్రాల కోసం చేసుకున్న దరఖాస్తు లన్నింటిని వచ్చే సోమవారంలోగా పరిష్కరించాలని తహసీల్దార్‌లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 156 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. మీసేవ ఆపరేటర్లతో ప్రతి నెలా తహసీల్దార్లు సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. గృహనిర్మాణం, పెన్షన్లు, భూ, తదితర సమస్యలపై ప్రజావాణికి ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు కదిరవన్, ఇ. వెంకటాచారి, ఆర్డీఓ మహిపాల్, దశరథ్ సింగ్, జిల్లా అధికారులు జి. ఆశన్న, పెరిక యాదయ్య, ఆర్. కోటాజి, పవన్‌కుమార్, డాక్టర్ సురేందర్, ఆర్.రోహిణి, ఇలియాజ్ అహ్మద్, షఫీమియా తదితరులు పాల్గొన్నారు

జీహెచ్‌ఎంసీలో నామ్ కే వాస్తేగా ప్రజావాణి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో సోమవారం ప్రజావాణి నామ్ కే వాస్తేగా మారింది. గత వారం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసినా అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదు. కీలక అధికారులు కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. అందుబాటులో ఉన్న అదనపు కమిషనర్లు, ఇతర అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫోన్ ద్వారా ఆరు, నేరుగా 26, పట్టణ ప్రణాళికా విభాగానికి 12, ఆస్తి పన్ను వివాదాలు-6, ఇతర విభాగాలకు సంబంధించిన అంశాలపై మరో ఎనిమిది మంది ఫిర్యాదు చేశారు. జోనల్ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో 52 ఫిర్యాదులు వచ్చినట్టు జీహెచ్‌ఎంసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవి?

- టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రజల గుస్సా
- అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చర్యలు శూన్యం



ఉప కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న సీపీఐ నేతలు

కుత్బుల్లాపూర్, అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై పలుబస్తీలు, కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరారం కాలనీ ఓం జెండా వద్ద పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఆరంతస్తుల భవనం నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని పందిరి యాదగిరి ప్రశ్నించారు. అదేవిధంగా గిరినగర్ సీపీఐ కార్యాలయానికి ఆనుకున్న ఉన్న స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని మాజీ కౌన్సిలర్ నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జయరాంనగర్, జీడిమెట్ల, గాజులరామారం, షాపూర్‌నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ అధ్వానంగా ఉన్నా, వీధిదీపాలు వెలగకపోయినా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ వి.నర్సింహ్మా, ఈఈ లక్ష్మీ గణేష్, టీపీఎస్ రమేష్, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ కవిత, గజేంద్రబాబు పాల్గొన్నారు.

ఘనంగా నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సోమవారం డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ జన్మదినం సందర్భంగా కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆయన కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలకు ఆయన భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తనపై ఇంత ప్రేమ చూపించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

అపరిశుభ్రతకు నిలయంగా

లింగంపల్లి పీహెచ్‌సీ



లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్తాచెదారం

గచ్చిబౌలి, అక్టోబరు 14 ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఆస్పత్రికి రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అసలు స్వీపర్లు లేరు. దీంతో ఆస్పత్రి ఆవరణ పూర్తిగా దుర్గంధంగా మారింది. వాతావరణం పూర్తిగా కలుషితమైంది. పట్టించుకునే వారు కరువయ్యారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుంది. గతంలో నిత్యం ఓపీ 200 మంది రోగులు వచ్చేవారు. ప్రస్తుతం వందకూడా దాటడం లేదు. సిబ్బంది ఉన్నపట్టికీ ఆస్పత్రిని శుభ్రంగా ఉంచే వారు కరువయ్యారు. 6 నెలల నుంచి ఈ పరిస్థితి ఉంది. ఆస్పత్రి ఆవరణలోకి రోగులు, వారి సహాయకులు రావడంతోనే దుర్వాసనతో ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. ఆస్పత్రికి వస్తే అంటు వ్యాధులు వ్యాపిస్తాయని రోగులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని రోగులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం

ఆస్పత్రికి పారిశుధ్య సిబ్బంది లేరు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది వచ్చి శుభ్రం చేసేవారు. కానీ ప్రస్తుతం వారు రావడం లేదు. దీంతో ఈ పరిస్థితి ఉంది. దీనిపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.

- స్వామి, ఆస్పత్రి సీహెచ్‌ఓ

మెరుగైన సదుపాయాల కల్పన కోసం

నిరంతర కృషి



మోహన్‌రెడ్డి, చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్

చందానగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు జీహెచ్‌ఎంసీ కృషిచేస్తోందని చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రజావసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రత్యేకదృష్టి పెడుతున్నామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి సౌకర్యాలు కల్పించడంలో కూడా ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. సర్కిల్ పరిధిలో సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, ప్రజాఆరోగ్య రక్షణ, విద్యుత్ సరఫరాతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా ఆయన ముచ్చటించారు.

ఆంధ్రజ్యోతి: మెరుగైన పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని మీరు భావిస్తున్నారా? పారిశుధ్యం పనులు సరిగా జరడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి?

డీసీ: సర్కిల్ పరిధిలో మెరుగైన పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం. సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచనలు అందించి మరింత మెరుగా జరిగేలా చూస్తాం.

ఆంధ్రజ్యోతి: పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉన్నారు? ఎలా మెరుగైన సేవలు అందిస్తారు?

డీసీ: సర్కిల్ పరిధిలో ఉన్న కార్మికులు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు

పారిశుధ్య కార్మికులను నియమించుకునే వెసులుబాటు లేకపోవడం కొంత ఇబ్బందికరంగా ఉంది. అయినపట్టికీ కార్మికులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తూ పౌరులకు సేవలు అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎంటమాలజీ నిర్లక్ష్యంతో దోమలు పెరిగి డెంగీ కేసులు పెరుగుతున్నాయి? నివారణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీసీ: సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లో రోజువారీగా ఫాగింగ్ నిర్వహిస్తున్నాం. ఇందుకోసం 45 పిన్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నాం. చెరువులు, కుంటలు కాల్వల్లో యాంటీలార్వాల పిచికారితో నివారణకు నిత్యం కృషిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణలను ఎలా అరికడతారు?

డీసీ: జీహెచ్‌ఎంసీ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటాం. చెరువులు, నాలాలు, కుంటల్లో అక్రమ నిర్మాణాలు మా దృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: వారాంతపు సంతలు జరిగే ప్రాంతాల్లో వ్యర్థాలు వదిలేసి వెళ్తున్నారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

డీసీ: వ్యాపారులు వ్యర్థాలు వదిలి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం.

యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్ట్



వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ హన్మంతరావు

జీడిమెట్ల,అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీలో ఆదివారం జరిగిన హత్యకేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఏసీపీ హన్మంతరావు విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. దీనబంధుకాలనీకి చెందిన మహ్మద్ నదీమ్ పాషా(21), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖలీల్(21), తూర్పుగోదావరి జిల్లా, అమలాపురానికి చెందిన కట్టా ప్రసాద్ అలియాస్ వరప్రసాద్(22)లు స్నేహితులు. గతంలో నదీమ్ షాషాకు, ఖలీల్‌కు మధ్య గొడవలు జరిగాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆదివారం తెల్లవారుజామున మద్యం మత్తులో ఉన్న ఖలీల్, కట్టా ప్రసాద్‌లు నదీమ్ పాషాను బయటకు రప్పించి రాడ్డులతో తలపై కొట్టి హత్యచేసి పారిపోయారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుల నుంచి రాడ్డులు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో జగద్గిరిగుట్ట సీఐ కె.నర్సింహ, డీఐ అంజయ్య పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి


కోన వరుణ్ (ఫైల్)

తొర్రూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం... హైదరాబాద్‌లోని జీడిమెట్ల ప్రాంతానికి చెందిన ఫొటోగ్రాఫర్ కోన వరుణ్(22) హైదరాబాద్ నుంచి మిత్రుడు సూర్యవర్ధన్‌తో కలిసి మహబూబాబాద్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో పట్టణంలోని హైస్కూల్ గేటు వద్దకు రాగానే వారి ముందు వెళ్తున్న బోర్‌వెల్ లారీని దాటే ప్రయత్నంలో డ్రైవర్ అన్నారం రోడ్డు వైపు తిప్పడంతో లారీ ఢీకొని వరుణ్ కిందపడ్డాడు. ఈ క్రమంలో లారీ వెనక టైర్లు అతని పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే సూర్యవర్ధన్‌కు గాయాలయ్యాయి. వరుణ్ బాబాయ్ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు బోర్‌వెల్ లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేందర్ తెలిపారు.



ఫైర్‌సేఫ్టీ గురించి కార్మికులకు వివరిస్తున్న ఫైర్ అధికారులు

ఫైర్‌సేఫ్టీపై అవగాహన

జీడిమెట్ల, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ అధికారి వి.శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం జీడిమెట్ల పారిశ్రామికవాడలోని క్రియేటివ్ ఆర్గానిక్స్ దగ్గర కార్మికులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ శ్రీపతిరావు, కార్మికులు,సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాది కేంద్ర ప్రభుత్వ హత్యే : చంద్రకాంత్



షాపూర్‌నగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, మానవహక్కుల నేత, రచయిత సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా మృతిని కేంద్ర ప్రభుత్వ హత్యగా పరిగణించాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు పెట్టి, ఆయన మృతికి కారణమైనారు అన్నారు.

వీధి కుక్కల దాడిలో గాయపడ్డ తండ్రి, కొడుకు

దుండిగల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): బౌరంపేట గ్రామంలో పదిహేను రోజుల వ్యవధిలోనే వీధి కుక్కలు దాడి చేసి ఇద్దరిని గాయపరిచాయి. తాజాగా ఆదివారం రాత్రి కుమ్మరి మల్లయ్య, అతని కుమారునితో నడుచుకుంటూ ఇంటికి వస్తుండగా వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. దీంతో



ఇద్దరూ తీవ్రగాయాలతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకొని, వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ?

- టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రజల గుస్సా
- అక్రమ నిర్మాణాలు జరుగుతున్న చర్యలు శూన్యం

కుత్బుల్లాపూర్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై పలుబస్తీలు, కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరారం కాలనీ ఓం జెండా వద్ద పార్కు స్థలాన్ని కబ్జా చేసి ఆరంతస్తుల భవనం నిర్మిస్తున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని పందిరి యాదగిరి ప్రశ్నించారు. అదేవిధంగా గిరినగర్ సీపీఐ కార్యాలయానికి ఆనుకున్న ఉన్న స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని మాజీ కౌన్సిలర్ నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జయరాంనగర్, జీడిమెట్ల, గాజులరామారం, షాపూర్‌నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజి అధ్వానంగా ఉన్నా, వీధిదీపాలు వెలగకపోయినా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ వి.నర్సింహ్మా, ఈఈ లక్ష్మీ గణేష్, టీపీఎస్ రమేష్, ఏఎంహెచ్ఓ డాక్టర్ కవిత, గజేంద్రబాబు,హరిబాబు పాల్గొన్నారు.



ఉప కమిషనర్‌ను నిలదీస్తున్న సీపీఐ నాయకులు

ఆహ్లాదం.. ఆనందం

- ఆరోగ్యం కోసం పార్కులకు పోటెత్తుతున్న జనం
- వాకింగ్ చేస్తున్న చిన్నారులు, పెద్దలు

అల్లాపూర్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): ఆధునిక జీవనశైలి మానవాళికి అందించిన సౌఖ్యంతో పాటు దాని కారణంగా మనలో నెలకొన్న 'సెడెంటరీ లైఫ్ స్టైల్' తెచ్చి పెట్టే ముప్పును ఇప్పుడిప్పుడే అవగాహన చేసుకుంటున్నారు. పొద్దంతా కుర్చీలో కూర్చుని ఉద్యోగాలు చేసుకునే వారికి తమకాలనీల నడుమ ఓ పార్కు ఉండాలని కోరుకుంటున్నారు. అలా పచ్చని పార్కులకు నిలయంగా ఉంది అల్లాపూర్ డివిజన్‌లోని గాయత్రినగర్, రాధాకృష్ణ సొసైటీ. ప్రత్యేకించి గాయత్రినగర్‌లోని 'రాక్ గార్డెన్' పార్కు పలు విశిష్టతలతో ప్రజలను ఆకట్టుకుంటోంది. 'రాక్ గార్డెన్ పార్కు' తన పేరుకు తగ్గట్టుగానే పెద్ద పెద్ద రాళ్లతో అందంగా, పచ్చగా కనువిందు చేస్తోంది. పచ్చని చెట్లు, పెద్ద పెద్ద రాళ్లతో ఆ ప్రాంతాన్ని ఓ అందమైన నందన వనంలా తయారు చేసి, మార్నింగ్ వాకర్స్‌కు సీనియర్ సిటిజన్స్, మహిళలు, చిన్నారులు.. ఇలా అన్ని వయసుల వారికి ఆకట్టుకుంటూ ఆహ్లాదాన్ని పంచిపెడుతోంది.



చిన్నారుల కోసం ఆట పరికరాలు

చిన్నారులకు భలే టైంపాస్

ఇటీవలే రాక్ గార్డెన్ పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు 'టాట్-లాట్'ను ఏర్పాటు చేశారు. ఓ పక్క తలిదండ్రులు ఓపెన్-జిమ్‌లో వ్యాయామం చేసుకుంటుండగా వారి పిల్లలకు ఊయలలు, జారుడుబండ (స్లైడ్) వంటి ఆటవస్తువులుండటంతో పెద్దలతో పాటు చిన్నారులు కూడా రాక్ గార్డెన్ పార్కుకు వచ్చేందుకు ఇష్టపడతారు.

రామచిలుకలు ప్రత్యేకం

గాయత్రినగర్‌లోని రాక్‌గార్డెన్ పార్కుకు మరో ప్రత్యేకత. పలు రకాల పక్షులు. ఊరపిచ్చుకలు మొదలు, కోయిల, కాకులే కాకుండా రామచిలుకలకు నెలవు ఈ పార్కు. సున్నం చెరువుకు ఆనుకుని ఉన్న ఈ ఉద్యానవనంలో నిత్యం పక్షుల కిలకిలారావాలు వాకర్స్‌ను అలరిస్తాయి. కాంక్రీట్ జంగిల్లా మారిని హైటెక్ సిటీ సమీపంలో ఇలాంటి సహజవనరు ఉండటం అదృష్టమంటూ ఇక్కడ మార్నింగ్ వాక్ చేసేందుకు వస్తున్న జనం అంటున్నారు.



మహా వృక్షాల మధ్యలో వాకర్స్ నడిచేందుకు బాట

పచ్చదనంతో ఆహ్లాదం

జీవవైవిధ్యం ప్రతిబింబించేది 'ఫ్లోరా-ఫానా'లతో. ఇక రాక్ గార్డెన్ పార్కులో మరో ప్రత్యేకం ఇక్కడి ఫ్లోరా, అనేక రకాల చెట్లు ఈ పార్కులో ఉండగా ప్రత్యేకించి మర్రి, రావి చెట్లు ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర చెట్టు జమ్మి చెట్టు కూడా ఈ పార్కులో ఉండటం విశేషం.

జనం ఐదు రెట్లు పెరిగారు



రెండెకరాల విస్తీర్ణం గల ఈ పార్కుకు నేను 8 ఏళ్లుగా వస్తున్నా. నాటి నుంచి నేటికి ఇక్కడి పరిసరాల్లో జనం 5 రెట్లు అధికమయ్యారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎక్కువగా నివసించే ఈ కాలనీలో ఉద్యోగ రీత్యా ఉండే స్ట్రెస్‌ను రిలీవ్ చేసుకునేందుకు అధికంగా వస్తారు. వయోధికులు కూడా తమ జనరేషన్ వారితో గడిపేందుకు, ఎండ (సూర్యరశ్మి)కు ఎక్స్‌పోజ్ అయ్యేందుకు వస్తూ పార్కును సద్వినియోగపరుచుకుంటున్నాం.

\- కందనూరు సూరిబాబు, అధ్యక్షుడు, సీనియర్ సిటిజన్స్ ఫోరం

అందంగా తీర్చిదిద్దారు



నేను మూడేళ్లుగా ఈ పార్కుకు వస్తున్నా. మా అమ్మ కూడా ఇక్కడ వాకింగ్ చేస్తారు. పార్కును ఇంత ఆహ్లాదంగా, అందంగా తీర్చిదిద్దిన మునిసిపల్ అధికారులకు కృతజ్ఞతలు.

\- సతీష్, ఇంటీరియర్ డిజైనర్

లారీ ఢీకొని యువకుడి మృతి



కోన వరుణ్ (ఫైల్)

తొర్రూరు, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌లోని జీడిమెట్ల ప్రాంతానికి చెందిన ఫొటోగ్రాఫర్ కోన వరుణ్(22) హైదరాబాద్ నుంచి మిత్రుడు సూర్యవర్దన్‌తో కలిసి మహబూబాబాద్‌కు బైక్‌పై ప్రయాణమయ్యాడు. సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో పట్టణంలోని హైస్కూల్ గేటు వద్దకు రాగానే వారి ముందు వెళ్తున్న బోర్‌వెల్ లారీని దాటే ప్రయత్నంలో డ్రైవర్ అన్నారం రోడ్డు వైపు తిప్పడంతో లారీ ఢీకొని వరుణ్ కిందపడ్డాడు. ఈ క్రమంలో లారీ వెనక టైర్లు అతని పై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే సూర్యవర్ధన్‌కు గాయాలయ్యాయి. వరుణ్ బాబాయ్ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేందర్ తెలిపారు.



దసరా సందర్భంగా మాజీమంత్రి కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద్, కృష్ణారావు, కాలేరు వెంకటేశ్

భవనంపై నుంచి దూకి వ్యక్తి మృతి

దుండిగల్,అక్టోబరు14(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో, మద్య మత్తులో ఓ వ్యక్తి మూడో అంతస్తు నుంచి కిందకు దూకి తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డిపోచంపల్లి ప్రాంతంలోని సారెగూడెం గ్రామానికి చెందిన పెద్దులుగారి శ్రీశైలం(40), సౌజన్యలు భార్యాభర్తలు. వీరికి ఇద్దరు ఇద్దరు పిల్లలు. శ్రీశైలం తరచూ మద్యం తాగి వచ్చేవాడు. అలాగే ఆదివారం రాత్రి కూడా తాగి ఇంటికి రాగా భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. భార్య తాగవద్దని అనడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శ్రీశైలం భవనం మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. ఈ ఘటనలో తీవ్రగాయాలైన అతన్ని సూరారంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.



పి.శ్రీశైలం (ఫైల్)

యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్ట్

జీడిమెట్ల,అక్టోబరు14 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీలో ఆదివారం జరిగిన హత్యకేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఏసీపీ హన్మంతరావు విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. దీనబంధుకాలనీకి చెందిన మహ్మద్ నదీమ్ పాషా(21), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ ఖలీల్(21), తూర్పుగోదావరి జిల్లా, అమలాపురంకు చెందిన కట్టా ప్రసాద్ అలియాస్ వరప్రసాద్(22)లు స్నేహితులు. గతంలో నదీమ్ పాషాకు, ఖలీల్‌కు మధ్య గొడవలు జరిగాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆదివారం తెల్లవారుజామున మద్యం మత్తులో ఉన్న ఖలీల్, కట్టా ప్రసాద్‌లు నదీమ్ పాషాను బయటకు రప్పించి రాడ్డులతో తలపై కొట్టి హత్యచేసి పారిపోయారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుల నుంచి రాడ్డులు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో జగద్గిరిగుట్ట సీఐ కె.నర్సింహ్మా, డీఐ అంజయ్యలు పాల్గొన్నారు.



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హన్మంతరావు



సభ్యత్వాలను అందజేస్తున్న ఎంపీ రఘునందన్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

బీజేపీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని నంబర్‌వన్‌గా నిలపాలి: ఎంపీ

రాయదుర్గం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకులు అధికంగా సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పార్టీ సభ్యత్వంలో నంబర్‌వన్‌గా నిలపాలని సూచించారు. కేంద్రప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా స్వచ్ఛమైన నీతివంతమైన పాలన సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ పటంమీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవీ విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వచ్చిన ఆంధ్రజ్యోతి సిబ్బంది

ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్‌లో ముగిసిన దేవీ ఉత్సవాలు

బాలానగర్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రశాంతినగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్‌లో దేవీనవరాత్రి వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధల నడుమ ముగిశాయి. దేవీ విగ్రహానికి ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో సోమవారం పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించి కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో డీజీఎం టి.రాంప్రసాద్, సీనియర్ మేనేజర్ వి.రాజేశ్, రీజియన్ మేనేజర్ యం.అనిల్‌కుమార్, ప్రింటింగ్ ప్రెస్ టెక్నీషియన్ మహేష్, సింహాచలం, గణేశ్, రాజు, జాన్, సిద్దు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగద్గిరిగుట్ట సీఐ నర్సింహులును బాలయ్య బస్తీ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అల్లాపూర్, అక్టోబర్ 14 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి చిన్నారులు, మూగజీవులు ప్రమాదంలో పడుతున్నారు. గతంలో గాయత్రి నగర్ పార్కు వద్ద నున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో అక్కడే ఆడుకుంటున్న బాలుడు పొరపాటున ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో విద్యుదాఘాతానికి గురై తీవ్ర గా యాలతో బయటపడ్డాడు.

అల్లాపూర్ డివిజన్‌లోని పలుచోట్ల కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌లతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. వివేకానందనగర్, గాయత్రినగర్ మధ్య రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అధికారులు తగు చర్యలు తీసుకుని ప్రమాదాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. అసలు ఈ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుపై మలుపు మీద ఉండటంతో నిత్యం ట్రాఫిక్ జాం అవుతోందని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

దంచికొట్టిన వాన - జలమయమైన రోడ్లు

దుండిగల్, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. నిజాంపేట్ కార్పొరేషన్, ప్రగతినగర్, సాయిబాబానగర్, జీడిమెట్ల, సూరారం, గాజులరామారం, షాపూర్‌నగర్, జగద్గిరిగుట్ట, కేజీఆర్ కన్వెన్షన్ ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు చేరి రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



ప్రగతినగర్‌లో రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు



కేసీఆర్ కన్వెన్షన్‌లో రోడ్డుపై పారుతున్న నీటిలో వెళుతున్న బస్సు



సాయిబాబానగర్‌లో ఇంటి ముందు నుంచి వెళుతున్న వర్షపు నీరు

రోడ్డు వేసి ప్రమాదాలను అరికట్టండి



రోడ్డుపై ఏర్పడిన గుంత

గాజులరామారం, అక్టోబరు 14(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని దేవేందర్‌నగర్ చౌరస్తా నుంచి రావి నారాయణరెడ్డి నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వానంగా మారి ఆరు నెలలు అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ గుంతల వల్ల ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఫిర్యాదులు అందినప్పుడే అధికారులు తూతూమంత్రంగా మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలు మొదలుకొని, భారీ వాహనాలు ఎక్కువగా హైటెక్‌సిటీ నుంచి మహదేవపురం మీదుగా దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ నుంచి బాచుపల్లికి ప్రగతినగర్‌కు వెళుతుంటాయి. అలాగే మహదేవపురం మూలమలుపు వద్ద కూడా రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. కనీసం తక్షణ మరమ్మత్తులు చేసి, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



దసరా నవరాత్రుల సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.

వృద్ధుడి అదృశ్యం

మల్కాజిగిరి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన గుండురోలు లక్ష్మి, యాదగిరి భార్యాభర్తలు. లక్ష్మి మేడ్ సర్వెంట్‌గా పని చేస్తోంది. ఈ నెల 9న ఆమె ఇళ్లల్లో పనిముగించుకుని వచ్చేసరికి తన భర్త యాదగిరి(60) కన్పించలేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆయన ఆచూకీ లభించకపోవడంతో సోమవారం మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.



సభ్యత్వాలను అందజేస్తున్న ఎంపీ రఘునందన్‌రావు, బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

బీజేపీ సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని

నంబర్‌వన్‌గా నిలపాలి

ఎంపీ రఘునందన్‌రావు

రాయదుర్గం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకులు అధికంగా సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పార్టీ సభ్యత్వంలో నంబర్‌వన్‌గా నిలపాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా స్వచ్ఛమైన నీతివంతమైన పాలన సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రపంచ పటంమీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్తాచెదారం

అపరిశుభ్రతకు నిలయంగా

లింగంపల్లి పీహెచ్‌సీ

గచ్చిబౌలి, అక్టోబరు 14 ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఆస్పత్రికి రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అసలు స్వీపర్లు లేరు. దీంతో ఆస్పత్రి ఆవరణ పూర్తిగా దుర్గంధంగా మారింది. వాతావరణం పూర్తిగా కలుషితమైంది. పట్టించుకునే వారు కరువయ్యారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుంది. గతంలో నిత్యం ఓపీ 200 మంది రోగులు వచ్చేవారు. ప్రస్తుతం వందకూడా దాటడం లేదు. సిబ్బంది ఉన్నపట్టికీ ఆస్పత్రిని శుభ్రంగా ఉంచే వారు కరువయ్యారు. 6 నెలల నుంచి ఈ పరిస్థితి ఉంది. ఆస్పత్రి ఆవరణలోకి రోగులు, వారి సహాయకులు రావడంతోనే దుర్వాసనతో ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది. ఆస్పత్రికి వస్తే అంటు వ్యాధులు వ్యాపిస్తాయని రోగులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేయాల్సిన అవసరం ఉందని రోగులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం

ఆస్పత్రికి పారిశుధ్య సిబ్బంది లేరు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది వచ్చి శుభ్రం చేసేవారు. కానీ ప్రస్తుతం వారు రావడం లేదు. దీంతో ఈ పరిస్థితి ఉంది. దీనిపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం.

- స్వామి, ఆస్పత్రి సీహెచ్‌ఓ



పతకంతో తపస్య

తైక్వాండోలో తపస్యకు రజతం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): సీబీఎస్‌ఈ జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అమ్మాయి మేక తపస్య రజత పతకంతో మెరిసింది. ఈనెల 9వ తేదీ నుంచి ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న ఈ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీల్లో తపస్య అండర్-17 కేటగిరీ 44 కిలోల విభాగంలో పోటీ పడి 14 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది. భావన (ఉత్తరాఖండ్) 15 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా వైష్ణవి (గుజరాత్) 12 పాయింట్లతో తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. తపస్య నానక్‌రామ్‌గూడలోని శ్రీరామ్ యూనివర్సల్ స్కూల్ విద్యార్థి.

విద్యుదాఘాతానికి గురై ఎలక్ట్రీషియన్ మృతి

కుషాయిగూడ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై ఓ ఎలక్ట్రీషియన్ మృతిచెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి మేడ్చల్ ఘన్‌పూర్ ప్రాంతానికి చెందిన శివనాయక్(23) ప్రైవేటు ఎలక్ట్రీషియన్. ఉప్పల్‌లో నివాసం ఉంటున్న శివనాయక్ సోమవారం ఉదయం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్-2లోని బయోపల్స్‌లో పనికి వచ్చాడు. గోడకు డ్రిల్ చేస్తుండగా, విద్యుత్‌వైర్లు కోసుకుపోయి కరెంట్‌షాక్ తగిలింది. అతన్ని యాజమాన్యం వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



లబ్ధిదారు కుటుంబానికి రూ.5లక్షల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రం అందజేత

హైదర్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ కొత్తగూడ గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు మంజూరైన రూ.5లక్షల మంజూరు పత్రాన్ని సోమవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.



ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు చెబుతున్న సీనియర్ నాయకులు

ఎమ్మెల్యే గాంధీని కలిసిన పలువురు నేతలు

హైదర్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకుని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పలువురు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే గాంధీని సన్మానిస్తున్న నాయకులు

● ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నరసింహులును కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

-హైదర్‌నగర్



కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న హెచ్ఎంటీ శాతవాహననగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్లు



కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న పోతుల రాజేంద్, కాశీనాథ్, సురేష్

హైదర్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను సోమవారం డివిజన్ పరిధిలోని సమతానగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ జన్మదినం సందర్భంగా కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఆయన కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు, కార్యకర్తలకు ఆయన భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాల కల్పన కోసం

నిరంతర కృషి



మోహన్‌రెడ్డి, చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్

చందానగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు జీహెచ్ఎంసీ కృషిచేస్తోందని చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రజావసరాలను ఎప్పటికప్పుడు తీర్చేందుకు ప్రత్యేకదృష్టి పెడతున్నామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి సౌకర్యాలు కల్పించడంలో కూడా ప్రత్యేకదృష్టి సారిస్తామన్నారు. సర్కిల్ పరిధిలో సమస్యలు, పారిశుధ్య నిర్వహణ, ప్రజాఆరోగ్య రక్షణ, విద్యుత్ సరఫరాతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా ఆయన ముచ్చటించారు.

ఆంధ్రజ్యోతి: మెరుగైన పారిశుధ్య నిర్వహణ జరుగుతుందని మీరు భావిస్తున్నారా? పారిశుధ్యం పనులు సరిగా జరడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి?

డీసీ: సర్కిల్ పరిధిలో మెరుగైన పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం. సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచనలు అందించి మరింత మెరుగా జరిగేలా చూస్తాం.

ఆంధ్రజ్యోతి: పారిశుధ్య సిబ్బంది తక్కువగా ఉన్నారు? ఎలా మెరుగైన సేవలు అందిస్తారు?

డీసీ: సర్కిల్ పరిధిలో ఉన్న కార్మికులు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు పారిశుధ్య కార్మికులను నియమించుకునే వెసులుబాటు లేకపోవడం కొంత ఇబ్బందికరంగా ఉంది. అయినపట్టికీ కార్మికులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తూ పౌరులకు సేవలు అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: ఎంటమాలజీ నిర్లక్ష్యంతో దోమలు పెరిగి డెంగీ కేసులు పెరుగుతున్నాయి? నివారణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీసీ: సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లో రోజువారీగా ఫాగింగ్ నిర్వహిస్తున్నాం. ఇందుకోసం 45 పిన్‌పాయింట్లను ఏర్పాటు చేస్తున్నాం. చెరువులు, కుంటలు కాల్వల్లో యాంటీలార్వాల పిచికారితో నివారణకు నిత్యం కృషిచేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణలను ఎలా అరికడతారు?

డీసీ: జీహెచ్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటాం. చెరువులు, నాలాలు, కుంటల్లో అక్రమ నిర్మాణాలు మా దృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: వారాంతపు సంతలు జరిగే ప్రాంతాల్లో వ్యర్థాలు వదిలేసి వెళ్తున్నారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

డీసీ: వ్యాపారులు వ్యర్థాలు వదిలి వెళ్లకుండా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తాం.

ప్రతి జిల్లాలో పాలియేటివ్ కేర్ సెంటర్లు ఏర్పాటు

మంత్రి దామోదర రాజనర్సింహ



మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రాయదుర్గం, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో కనీసం ఒక పాలియేటివ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించేలా కృషిచేస్తానని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గచ్చిబౌలి ఖాజాగూడ స్పర్శ్‌హాస్పిస్, పాలియేటివ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ హాస్పైస్ అండ్ పాలియాటివ్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తృప్తి, ధైర్యం, సాంత్వన, కోరిక, ఆశ అనే తపనతో గుళ్ల గోపురాలు తీర్థయాత్రలు చేస్తామని, కానీ అసలైన దేవాలయం, అసలైన సేవ ఈ స్పర్శ్ లాంటి వేదికల్లో లభిస్తుందని తెలిపారు. మన పూర్వీకులు తెలిపిన మానవసేవే మాధవసేవ అని నానుడికి పర్యాయపదం ఈ స్పర్శ్‌సంస్థ అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ కారుణ్య, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చినబాబు, రోటరీక్లబ్ సభ్యులు, స్పర్శ్ సేవలు పొందిన పేషెంట్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో కారుణ్య నియామకాలు చేపట్టండి

న్యూఢిల్లీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలోని పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. సోమవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో కరోనా సమయంలో విధుల్లో భాగంగా సుమారు 100మందికి పైగా పారిశుధ్య కార్మికులు మృతిచెందారని రాజ్‌నాథ్‌సింగ్‌కు వివరించారు. దీనిని ప్రత్యేక కేసుగా పరిగణించి నియామకాలు చేపట్టాలని కోరారు. పార్లమెంట్ జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసెస్ ఆఫ్ ప్రాఫిట్ చైర్మన్‌గా ఈటల రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

మీసేవ దరఖాస్తులన్నీ పరిష్కరించండి

● **తహసీల్దార్‌లకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**



దరఖాస్తుదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): మీసేవ ద్వారా వివిధ ధ్రువపత్రాల కోసం చేసుకున్న దరఖాస్తు లన్నింటిని వచ్చే సోమవారంలోగా పరిష్కరించాలని తహసీల్దార్‌లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 156 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. మీసేవ ఆపరేటర్లతో ప్రతి నెలా తహసీల్దార్లు సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశానిర్దేశం చేయాలన్నారు. గృహ నిర్మాణం, పెన్షన్లు, భూ, తదితర సమస్యలపై ప్రజావాణికి ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు కదిరవన్, ఇ. వెంకటాచారి, ఆర్డీఓ మహిపాల్, దశరథ్ సింగ్, జిల్లా అధికారులు జి. ఆశన్న, పెరిక యాదయ్య, ఆర్. కోటాజి, పవన్‌కుమార్, డాక్టర్ సురేందర్, ఆర్.రోహిణి, ఇలియాజ్ అహ్మద్, షఫీమియా తదితరులు పాల్గొన్నారు

జీహెచ్ఎంసీలో నామ్ కే వాస్తేగా ప్రజావాణి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలో సోమవారం ప్రజావాణి నామ్ కే వాస్తేగా మారింది. గత వారం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసినా అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదు. కీలక అధికారులు కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. అందుబాటులో ఉన్న అదనపు కమిషనర్లు, ఇతర అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫోన్ ద్వారా ఆరు, నేరుగా 26, పట్టణ ప్రణాళికా విభాగానికి 12, ఆస్తి పన్ను వివాదాలు-6, ఇతర విభాగాలకు సంబంధించిన అంశాలపై మరో ఎనిమిది మంది ఫిర్యాదు చేశారు. జోనల్ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో 52 ఫిర్యాదులు వచ్చినట్లు జీహెచ్ఎంసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

జీహెచ్ఎంసీ సేవలు భేష్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): ట్యాక్స్, ఫైనాన్స్, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో జీహెచ్ఎంసీ తీసుకుంటున్న చర్యలను ఒడిశా ప్రొబెషనరీ ఐఏఎస్‌లు అభినందించారు. జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేసేందుకు వారు సోమవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు ఆదాయ వనరులు, పర్యావరణ సుస్థిరత కోసం తీసుకుంటున్న చర్యలపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అడిషనల్ కమిషనర్ స్నేహ శబరీష్ ఆస్తిపన్ను చెల్లింపులు, వివిధ సేవలు, కమర్షియల్ ట్యాక్స్ లెక్కింపు విధానం, శానిటేషన్ జాయింట్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి చెత్త సేకరణ, ప్రాసెసింగ్, భవన నిర్మాణాల వ్యర్థాల తరలింపు, రీసైక్లింగ్ వంటి అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రొబేషనరీ ఐఏఎస్‌లు కస్తూరి పండ, తేజస్విని బెహరా, దుద్దల్ అభిషేక్, దిలీప్, ప్రణీతాదాస్, ప్రేక్ష అగర్వాల్, నరవనన్, ఎంసీహెచ్ఆర్‌డీ ఫ్యాకల్టీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుషాయిగూడ ఆస్పత్రిలో కేంద్ర వైద్య బృందం

న్యూఢిల్లీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలోని పారిశుధ్య కార్మికులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. సోమవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో కరోనా సమయంలో విధుల్లో భాగంగా సుమారు వందమందికి పైగా పారిశుధ్య కార్మికులు మృతిచెందారని రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. దీనిని ప్రత్యేక కేసుగా పరిగణించి నియామకాలు చేపట్టాలని కోరారు. తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో ఆ కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కారుణ్య నియామకాలు ఐదుశాతం మించకూడదనే నిబంధనను సడలించి, కంటోన్మెంట్ ఏరియా కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ జాయింట్ కమిటీ ఆన్ ఆఫీసెస్ ఆఫ్ ప్రాఫిట్ చైర్మన్‌గా ఈటల రాజేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అక్కడి ఉద్యోగులను కలిసి మాట్లాడారు. ఈటలకు పలువురు ఏఎస్‌రావునగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): కుషాయిగూడ(జమ్మిగడ్డ)ప్రభుత్వ ఆస్పత్రిని కేంద్ర వైద్య బృందం సోమవారం సందర్శించింది. కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ కమలేష్, అశోక్‌శర్మ నేతృత్వంలో రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై వైద్యసిబ్బంది, రోగులను అడిగి తెలుసుకున్నారు. శిశువులకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్-బి తదితర టీకాల నిర్వహణ గురించి ఆరా తీశారు. బాలింతల వద్ద ఎంసీపీ కార్డులను పరిశీలించి టీకాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి టి.రఘునాథస్వామి, వైద్యాధికారులు సత్యవతి, శోభ, సరస్వతి, రమాదేవి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. అభినందనలు తెలిపారు.

నేడు డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సెలింగ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ అపాయింట్‌మెంట్ ఆదేశాలను అందుకున్న అభ్యర్థులందరూ మంగళవారం ఉదయం 9 గంటలకు జరిగే పోస్టింగ్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని హైదరాబాద్ డీఈఓ రోహిణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆబిడ్స్‌లోని చాపల్ రోడ్డులో గల ఎస్ఎస్‌సీ బోర్డు ఎదుట గల స్టాన్లీ గర్ల్స్ హైస్కూల్‌లో కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని, అభ్యర్థులందరూ అపాయింట్‌మెంట్ ఆర్డర్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, హాల్ టికెట్లు తీసుకురావాలని సూచించారు. కౌన్సెలింగ్ హాల్‌లోకి కేవలం అభ్యర్థులను మాత్రమే అనుమతిస్తామన్నారు.

మధ్యాహ్నం వరకు ఎండ.. సాయంత్రం వర్షం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ దంచి కొట్టగా.. సాయంత్రానికి ఒక్కసారిగా ఆకాశం మేఘావృత్తమైంది. అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, మియాపూర్, హఫీజ్‌పేట తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. స్కూల్స్, కాలేజీలకు సెలవులు కావడంతో రోడ్లపై సాయంత్రం వేళ వాహనాల రద్దీ కనిపించ లేదు. ఆయా ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం కురవడంతో భారీగా ట్రాఫిక్ సమస్యలేవీ తలెత్తలేదు.



ప్రకాశ్‌నగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎఫ్ బృందం

హైడ్రా అలర్ట్.. ముంపు ప్రాంతాల్లో తనిఖీలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): రానున్న మూడు రోజుల పాటు నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో హైడ్రా అప్రమత్తమైంది. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో పరిస్థితిని డీఆర్ఎస్ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించాయి. రాజ్‌భవన్ రోడ్డుతోపాటు వరద ముంపు ఉన్న బేగంపేట, ప్రకాశ్‌నగర్ ప్రాంతాల్లో డీఆర్ఎఫ్ బృందాలు సోమవారం తనిఖీలు నిర్వహించాయి.



నూతన షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న చందనజయరామ్

గచ్చిబౌలిలో 'వస్త్రం బై సంఘానియాస్'

- ప్రారంభించిన మిస్ యూనివర్స్ చందనాజయరామ్

గచ్చిబౌలి, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో ఆధునిక వసతులతో నూతనంగా నెలకొల్పిన 'వస్త్రం బై సింఘానియాస్' షాపింగ్‌మాల్‌ను మిస్ యూనివర్స్ ఏపీ చందనాజయరామ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మగువలు, యువతకు నచ్చే వస్త్రాలను పరిశీలించారు. నేటి మగువల మనోభావాలు, ట్రెండ్‌కు అనుగుణంగా ఫ్యాషన్ మిళిత వస్త్రోత్పత్తులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. వస్త్రం బై సింఘానియాస్ డైరెక్టర్, ఫ్యాషన్ డిజైనర్ శైలేష్ సింఘానియా మాట్లాడుతూ ఫాస్ట్ ఫ్యాషన్ ఉత్పత్తులతోపాటు చీరలు, సమకాలిన దుస్తులు, వైవిధ్యమైన ఫ్యాషన్ అవసరాలకు అనుగుణంగా రెడీ టు వేర్ వస్త్రోత్పత్తులు అందుబాటులోకి తెచ్చామన్నారు. నగరంలో నాలుగో బ్రాంచ్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.



మొగులయ్యను సన్మానిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

పద్మశ్రీ మొగులయ్యకు రాచకొండ పోలీసుల అండ

హయత్‌నగర్, అక్టోబరు 14 (ఆంధ్రజ్యోతి): పద్మశ్రీ మొగులయ్యకు అండగా ఉంటామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు హామీ ఇచ్చారు. మొగులయ్య సీపీని సోమవారం కలిశారు. హయత్‌నగర్‌లో ప్రభుత్వం తనకు కేటాయించిన స్థలం చుట్టూ ప్రహరీ కూల్చివేతపై సుధీర్‌బాబుకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మొగులయ్యను సీపీ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ మనోహర్, హయత్‌నగర్ సీఐ నాగరాజుగౌడ్, ఎస్ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.